# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 11-04-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పాల్గొన్నారు.**

**2. మహాత్మా మహాత్మా జ్యోతీరావ్ పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు**

**3. రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలను రేపు విడుదల చేయనున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి వెల్లడించింది.**

**4. నర్సింగ్ విద్యా ప్రవేశాల కోసం క్యాలెండర్ ను ప్రకటిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ తెలిపారు.**

**5. ప్రసూతి సేవల ప్రాముఖ్యత తెలిపేందుకు జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని ఈ రోజు జరుపుకుంటున్నాం**

=========================

ఏలూరు జిల్లా నూజివీడు ఆగిరిపల్లిలో నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ఆగిరిపల్లిలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయీబ్రాహ్మణులు, గొర్రెల కాపరులు, రజకులు వంటి కుల వృత్తుల వారితో పని స్థలాలకు వెళ్లి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన ప్రజా వేదిక సభలో ప్రజల ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. వెనుక బడిన వర్గాల సాధికారతకు ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు.

-------------------------

మహాత్మా మహాత్మా జ్యోతీరావ్ పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఒంగోలులో ఆయన విగ్రహానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, స్త్రీ విద్యా కోసం జ్యోతీరావ్ పూలే చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ సెకన్లు 30 సెకన్స్

---------------------------

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫలితాలును రేపు విడుదల చేయనున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి ఒక ప్రకటనలో తెలిపింది. రేపు ఉదయం 11 గంటలకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల చేస్తామని పేర్కొంది.ఫలితాలను %తీవంబశ్రీంఎఅవ. ఖజూ. స్రశీజ. అఅ% ద్వారా తెలుసుకోవచ్చని అలాగే మన మిత్ర యాప్ డేటా వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009కు..హాయ్ అని సంక్షిప్త సందేశం పంపడం ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

---------------------------

నర్సింగ్ ప్రక్రియను ఏటా జూలై నెల నాటికి పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నర్సింగ్ కళాశాలల అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన నిన్న సమావేశం అయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ సెకన్లు (30 సెకన్స్)

---------------------------

ఆతిధ్య పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ అంతర్జాతీయ జాతీయ సంస్థలు అంగీకరించాయని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గత రెండు రోజులుగా ముంబైలో నిర్వహిస్తున్న దక్షిణాసియా 20వ హోటల్ పెట్టుబడుల సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఇందులో భాగంగా 45 ప్రముఖ హోటళ్లు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులతో ఆయన సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కొత్త పర్యాటక విధానాల ద్వారా అందించే పలు ప్రోత్సాహకాలు రాయతీలను వారికి మంత్రి వివరించారు.

---------------------------

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలో మంత్రి ఈ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....గృహ నిర్మాణ పథకం నూతన విధి విధానాల ద్వారా పట్టణ ప్రాంతాలలో ఉన్న వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

---------------------------

తిరుమలలో ఈరోజు, రేపు రెండు రోజుల పాటు 'తుంబురతీర్థ ముక్కోటి' కార్యక్రమానీ నిర్వహిస్తున్నారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం-టిటిడి విస్తృత ఏర్పాట్లు చేసింది. తుంబురతీర్థ ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు వాహనాలకు అనుమతి నిలిపివేశామని టిటిడి అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా రావాలని సూచించారు.

---------------------------

తల్లులకు, పుట్టబోయే బిడ్డలకు ఆరోగ్య సంరక్షణ, ప్రసూతి సేవల ప్రాముఖ్యత తెలిపేందుకు జాతీయ

సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని ఈ రోజు జరుపుకుంటున్నారు. గర్భధారణ సమయంలో, ఆ తర్వాత కూడా పోషకాహార లోపం ఫలితంగా మహిళలకు ముందస్తు ప్రసవాలు, శిశువుల్లో శారీరక లోపాలు లాంటి సమస్యలు తలెత్తు తున్నాయి. ఈ నేపథ్యంలో మహిళలకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల, ఆరోగ్యవంతమైన శిశవులు జననంపై అవగాహన కల్పించేందుకే ప్రతీ ఏడాది ఏప్రిల్ 11న జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆరోగ్యవంతమైన శిశువుల జననం వంటి అంశాలపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

---------------------------

గర్భిణీ స్త్రీ లేదా బాలింతలకు మెరుగైన వైద్య సదుపాయాలను అందించడం ద్వారా ప్రసూతి మరణాల రేటును తగ్గించవచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. విజయవాడలో నిర్వహించిన జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవ అవగాహన ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తో కలిసి కలెక్టర్ ఈ రోజు పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీశ మాట్లాడుతూ, మహిళలు ప్రసవం, ప్రసవానంతర కాలంలో తమకు అవసరమైన సంరక్షణ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. ఇందుకోసం జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ,

వాయిస్ (28 సెకన్లు)

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... (20 సెకన్స్)

---------------------------

తిరుపతి–పాకాల–కాట్పాడి రైలు మార్గాన్ని డబుల్ లైన్‌గా అభివృద్ధి చేసేందుకు డబ్లింగ్ పనులకు కేంద్ర మంత్రివర్గా అమోదం తెలపడం పట్ల తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం.గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు తిరుపతిలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ డబ్లింగ్ లైన్ నిర్మాణంతో తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకి ప్రయాణ సమయం తగ్గి, ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొంటూ,

వాయిస్ సెకన్లు 26 సెకన్స్

======================